తన భర్త మరో స్త్రీకి ద్రోహం చేశాడన్న నిజాన్నామె భరించ లేకపోయింది! ఫలితం?

చిలకలపూడి సత్యనారాయణ కథ

# డైవర్స్

ట్రింగ్.. ట్రింగ్... ట్రింగ్..

ఫోను మోగటంతో వరండాలో కూర్చున్న చక్రవర్తి చదువుతున్న సినిమా పత్రికను టీపాయ్ మీద పెట్టి లోపలి రూములోనికి వెళ్ళాడు.

ఫోను రిసీవర్ తీసి "హలో" అన్నాడు.

"హలో... అది మాలినిగారి రెసిడెన్స్ ఏనా?" ఫోనులో అవతలి కంఠం అడిగింది.

"అవును... నేను మాలిని భర్త చక్రవర్తిని మాట్లాడుతున్నాను మీరెవరు? మీకు ఏం కావాలి?" అడిగాడు చక్రవర్తి.

"నేను డైరెక్టర్ రావ్‌ని మాట్లాడుతున్నాను... మాలిని గారితో మాట్లాడాలి"

"విషయం ఏమిటో చెప్పండి"

డైరెక్టర్ రావ్ కొంచెం సేపు మౌనం వహించి" మాలిని గారులేరా?" అని అడిగాడు.

"ఏం... నాతో విషయం చెప్పరా" వ్యంగ్యంగా అడిగేడు చక్రవర్తి.

"అబ్బే.. అలా ఏం కాదు.. ఆవిడ నా పిక్చర్‌కి డేట్స్ ఇస్తానన్నారు.. అందుకని ఆవిడిని డైరెక్ట్‌గా అడుగుదామని..."

"సారీ మిస్టర్ రావ్... మాలిని ఇంకో ఆరు నెలలు బిజీగా వుంది. అందుకని డేట్స్ ఇప్పుడు ఇవ్వటం కష్టం"

"లేదు సార్... నిన్న ఆవిడ్ని షూటింగ్‌లో కలిసినప్పుడు డేట్స్ ఇస్తాను... రేపు ఉదయం ఫోన్ చెయ్యండి అన్నారు..."

"అంటే నేను చెప్తే నమ్మరా?" కొంచెం కఠినంగా అడిగాడు.



అప్పుడే బాత్‌రూంలోనుంచి అక్కడికి వచ్చిన మాలిని "ఫోన్‌లో డైరెక్టర్ రావ్‌గారే నా?" ఫోను ఇలా ఇవ్వండి అంటూ భర్తని చేరుకుని అతని చేతిలో నుండి రిసీర్ ీసుకుని "రావ్‌గారేనా... గుడ్‌మార్నింగ్ సార్" అన్నది.

ఫోన్‌లో డైరెక్టర్ రావ్ మాలినికి ఏదో చెప్పాడు.

"సారీ సార్... ఈ మధ్య ఆయనకి నా షెడ్యూల్స్ సరిగా తెలియటంలేదు. అందు కని అలా చెప్పారు... ఈ నెల పదహారు నుంచి ఇరవై వరకు, ఇరవై ఎనిమిది నుండి నెక్స్టట్ మన్త్ ఆరు వరకు ప్రస్తుతం డేట్స్ కన్‌ఫరమ్ చేస్తున్నాను. ఇంకో రెండు మూడు రోజులాగి నా మిగతా షెడ్యూల్స్‌ని అడ్జస్ట్ చేసుకుని మిగిలిన డేట్స్ ఇస్తాను" చెప్పింది మాలిని.

ఒక్క క్షణం మౌనంగా డైరెక్టర్ రావ్ మాట్లాడినది విన్న తరువాత "థ్యాంక్స్... ఉంటానండి" అని ఫోన్‌లో చెప్పి ఫోను పెట్టేసి భర్త వంక తిరిగి "మీకు ఇదివరకే రెండు మూడుసార్లు చెప్పాను.. నాకు వచ్చే ఫోన్ కాల్స్ అటెండ్ చెయ్యవద్దని... కానీ మీరు వినటంలేదు... ఇప్పుడు అనవసరంగా మీ పేరు పాడు చేసుకున్నారు. ఇప్పుడు డైరెక్టర్ రావ్ మీ గురించి ఏమనుకుంటాడు ... అయినా ఎందుకు వద్దన్న పని చేస్తారు" అని అడిగి చీర మార్చుకోవటానికి డ్రస్సింగ్ రూములోకి వెళ్ళింది.

"ఎవరు... వద్దన్న పని చేస్తుంది. నువ్వా. .. నేనా... భర్తని వద్దంటున్నది నువ్వు... నేను ఎంత ప్రేమగా ఉంటున్నా నువ్వు కావాలని దూరమవుతున్నావు... అసలు నీకు ఏమైంది... ఎందుకు సడన్‌గా ఇలా మారిపో యావు?" బాధగా అడిగేడు మాలిని వెనకే వెళ్ళిన చక్రవర్తి.

"మారిపోయింది నేనా... మీరా... తాళి కట్టించుకున్న పాపానికి నా మీద అధికారం చెలాయిస్తున్నది మీరు... నా మీద కంట్రో ల్ వుంచుకోవాలని సదా తాపత్రయపడుతు న్నారు... భార్యను చెప్పు చేతల్లో వుంచుకో వాలని ప్రయత్నించేది మీరు.. నేనూ మీలాగే చదువుకున్న దాన్ని... నాకూ స్వతంత్రంగా ఆలోచించే బుర్ర ఉంది" బీరువాలోంచి చీర తీసి కట్టుకుంటూ చెప్పింది మాలిని.

"ఆల్‌రైట్... అవు నీ ఉపన్యాసం... నువ్వు చదువుకున్న దానివే... కానీ బుర్ర లేదు... ఆ బుర్రే వుంటే... నేను డైరెక్టర్ కుమార్‌కిచ్చిన డేట్స్ నువ్వు రావ్‌కి ఇవ్వవు. కిరణ్‌కుమార్ షూటింగ్‌కు అన్నీ ప్రిపేర్ చేసుకుంటున్నాడు... ఇప్పటికే బోలెడంత డబ్బు ఖర్చు పెట్టాడు... ఇప్పుడతనికి నేను ఏం సమాధానం చెప్పను..." చెప్పు" కోపంగా భార్య వంక చూస్తూ అడిగాడు.

"నన్ను అడిగి కిరణ్ కుమార్‌గారికి డే ట్స్ ఇచ్చారా? నా విషయంలో కలుగజేసుకో వద్దని చెప్పిన తరువాత కూడా మీరు ఆయనకి డేట్స్ ఇచ్చారంటే అది నా మీద మీ అధికారాన్ని చూపటంకాదా?" డ్రస్సింగ్ టేబిల్ అద్దం ముందు కూర్చుంటూ అడిగింది మాలిని.

"అయితే మాత్రం... ఆ డేట్స్‌ని కాన్సిల్ చెయ్యాలా?"

"అవును... నేను కిరణ్‌కుమార్ సిని మాలో నటించను.. . మీరు కిరణ్‌కుమార్ కిచ్చిన డేట్స్‌లో నేను రావ్‌గారి సినిమాలో నటిస్తాను"

"కిరణ్ కుమార్ డైరెక్షన్ నచ్చలేదా?"

"కాదు.. మీ డైరెక్షనే నచ్చలేదు"

"మాలినీ..." ఓర్పు నశించటంతో గట్టిగా అరిచేడు చక్రవర్తి.

"ఎందుకు అలా అరుస్తారు... మీ అరుపులకు నేనేమీ బెదిరిపోను కిరణ్ కుమార్‌కి ఫోన్ చేసి చెప్పండి.... ఆ డేట్స్‌లో నా కాల్‌షీట్ లేదని" తల దువ్వుకుంటూ నిర్లక్ష్యంగా చెప్పింది మాలిని.

"నువ్వే ఫోన్ చేసి చెప్పు" మాటలో వేగం కొంచెం తగ్గించి చెప్పాడు.

"నో... నేను చెప్పను... మీరు కమిట్ చేసారు కాబట్టి మీరే చెప్పండి" కొంచెం శ్రుతి పెంచి చెప్పింది మాలిని.


"ఎందుకు మాలినీ నా మీద నీకంత కోపం" చాలా నెమ్మదిగా, సూటిగా అడిగాడు చక్రవర్తి.

"నా మీద మీరు చెలాయిస్తున్న అధికారమే దానికి కారణం.. యువార్ ఎక్సీడింగ్ యువర్ లిమిట్స్... అది దాటకుండా వుంటే చాలు" చెప్పింది మాలిని.

ఆ మాటతో మళ్ళీ కోపం తెచ్చుకున్న చక్రవర్తి "భార్య భర్తల మధ్య లిమిట్సా! యు వార్ టాకింగ్ టూ మచ్... నీతో మాట్లాడటం నాదీ బుద్ధితక్కువ. ఐ నో హౌ టు ట్యాకిల్ యు" అని చెప్పి విసురుగా మేడ మీదకెళ్ళాడు చక్రవర్తి.

***

మేడమీద వాలుకుర్చీలో కూర్చుని బాధపడుతున్న మనసుని అరికట్టాలని సిగిరెట్టు వెలిగించాడు చక్రవర్తి. రెండు దమ్ములు లాగిన తరువాత ఆలోచనలో పడ్డాడు... మాలిని ఎందుకిలా సడన్‌గా మారిపోయిందో చక్రవర్తికి అర్థంకావటంలేదు... సడన్ అంటే ఒక్క మూడు నెలల నుంచి... అంతకుముందు ఎంతో ప్రేమగా ఉండేది... ఏ ఒక్క విషయమూ తనని అడగకుండా చేసేది కాదు.. కాని ఇప్పుడు తన ప్రతి మాటని తప్పుపడుతున్నది... ఎందుకు మాలిని అలా చేస్తున్నది... డబ్బు, పేరు, పలుకుబడి పెరిగిందని గర్వమా? సంవత్సరన్నర క్రితం ఉన్న మాలినికి, ఇప్పుడున్న మాలినికి ఎంత తేడా!... అనుకుంటూ



గతంలోకి వెళ్ళాడు చక్రవర్తి...

ఫ్రెండు రూములో కూర్చుని స్టోరీ సీన్, సీక్వెన్స్ గురించి డిస్కస్ చేస్తున్న చక్రవర్తి ''సార్'' అన్న కేకతో తల ఎత్తి చూసాడు.

చిరు పరిచయమున్న అసిస్టెంట్ ఎడిటర్ శ్రీనివాసరావ్ గుమ్మంలో ఉండటం చూసాడు.

''రండి... అలా అక్కడే నిలబడ్డారేమిటి '' అన్నాడు ఆయనకి కుర్చీ చూపిస్తూ.

''ఫర్వాలేదు సార్... మీతో ఒక ముఖ్యమైన పనుండి వచ్చేను'' చాలా విధేయతతో చెప్పాడు.

''నాతో పనేమిటా!'' అని ఆశ్చర్యంగా మొహం పెట్టి ''చెప్పండి'' అన్నాడు.

''మా బాబాయిగారి అమ్మాయి సినిమాల్లో నటించాలని ఆశ పడుతోంది మీరు కొంచెం సహాయం చేస్తే... '' మాటలు సగంలోనే మింగేశాడు.

''నేనా!... భలేవారే... నాకే పెద్దగా పరిచయాలు లేవు... నేనేం సహాయం చేస్తాను... నా కంటే మీకే ఫీల్డులో ఎక్కువ పరిచయాలున్నాయి''

''అలా కాదు బాబు... నా పరిచయాలు టెక్నికల్ సైడు వరకే... మీకయితే డైరెక్టర్స్, ప్రొడ్యూసర్స్ తెలుసు... అందుకని...''

''మీరు పొరపాటు పడుతున్నారు... నేను చాలా కష్టాలు పడి చిన్న చిన్న వేషాలు సంపాదించుకుంటున్నాను.. ఇక నా రికమండేషన్ ఎవరు గౌరవిస్తారు''

''ప్రయత్నించండి సార్... ప్రయత్నంలో తప్పు లేదు కదా... ఒకసారి అమ్మాయిని చూడండి'' అంటూ గుమ్మం వైపు తిరిగి ''మాలినీ... లోపలికి రామ్మా'' అని పిలిచాడు అసిస్టెంట్ ఎడిటర్ శ్రీనివాసరావ్.

మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ లోపలికి వచ్చి నిలబడ్డ మాలినిని చూసి ఒక్క నిమిషం రెప్పవాల్చలేదు చక్రవర్తి.

మాలిని మీదనుంచి కళ్ళు తిప్పుకోలేకపోయాడు చక్రవర్తి. దేవకన్య భూలోకం వచ్చిందనిపించింది. సహజ సౌందర్యం, ఉజ్వలమైన రంగు, కళ్ళలో కలువలు, పై ఎదలో పెదురులు, అంగాంగాలలో ఒంపు సొంపులు, ఇప్పుడున్న సినిమా నటీమణుల లో ఇంత అందమైన వారు ఎవరూ లేరు... తన ఊహాసుందరి నిజంగానే రావటంతో చక్రవర్తికి మతి పోయినంత పనైంది... ''ఇంత అందమైన అమ్మాయిని నేనింతవరకు చూడలేదు...'' అని చక్రవర్తి తనలో తాను ఏదో అనుకుంటూ ఉండగా.

''నమస్కారం సార్'' చేతులు జోడించి మధురమైన కంఠస్వరంతో చెప్పింది మాలిని

''నమస్కారం... కూర్చోండి'' మాలిని అందానికి ఉబ్బి తబ్బిబ్బు అయిన చక్రవర్తికి మాటలు సరిగా రాలేదు.

''నాకు నటన అంటే చాలా ఇష్టమండి.. స్కూలు, కాలేజీ డ్రామాల్లో చిన్న చిన్న పోర్షన్స్ నటించానండి... మీరు ప్రయత్నించి సహాయం చేస్తే...'' ముగించకుండానే ఆగింది మాలిని.

''తప్పక ట్రై చేస్తానండి...'' అని

చెప్పిన చక్రవర్తి ఇంకేదో చెప్పబోతుంటే...

''ఇక వస్తాం సార్... ఏదైనా ఛాన్సుఉంటే నాకు కబురు చేయండి.... అలాగే నాకు వీలున్నపుడల్లా మిమ్మల్ని కలుస్తాను'' అని చెప్పి వెనక్కి తిరిగాడు అసిస్టెంట్ ఎడిటర్ శ్రీనివాసరావ్.

''వస్తానండి'' మళ్ళీ చేతులు జోడించి చెప్పి వెళ్ళింది మాలిని.

మాలిని వెళ్ళిపోయినా అలాగే మాలిని నిల్చున్న వైపే తదేకంగా చూస్తున్న చక్రవర్తిని ''రేయ్'' అని భుజం తట్టి పిలిచాడు చక్రవర్తి ఫ్రెండు.

''వాట్ ఏ బ్యూటిఫుల్ గర్ల్... కష్టపడి రః అమ్మాయికే ఛాన్సు ఇప్పించామా...షి విల్ బికం డ్రీమ్ గర్ల్ ఆఫ్ ఆంధ్రా'' అన్నాడు చక్రవర్తి.

''డ్రీమ్ గర్ల్ ఆఫ్ ఆంధ్రా అనేది అలా వుంచు... నువ్వు ఊహించుకున్న డ్రీమ్ గర్ల్ కూడా ఆ అమ్మాయే కదా...'' అడిగాడు చక్రవర్తి ఫ్రెండు.

''ఎక్స్యాక్ట్‌లీ'' అని ఫ్రెండుకు చెప్పి గబగబా బయటికి వెళ్ళేడు చక్రవర్తి.

చక్రవర్తికి మాలినితో పరిచయం అలా ఏర్పడింది.

చక్రవర్తి చాలా అందగాడు. కనుముక్కు తీరు, ఛాయ, హైటు వైటు అన్నీ చాలా ఖచ్చితంగా కుదిర్చాడు బ్రహ్మ. కర్లింగ్ హైర్‌ను చక్కగా దిద్దుకుంటూ, ఎప్పుడూ ఇనషర్ట్ వేసుకుని టీవీగా ఉంటాడు.

చక్రవర్తిని చూసిన ఏ ఆడదైనా మరోసారి చక్రవర్తిని చూడాలని అనుకుంటుంది.

చక్రవర్తిని తన చిన్న వయసులో చిన్న చిన్న డ్రామాల్లో హీరో పాత్రలు చేస్తూ తృప్తి చెందేవాడు. తన కాలేజీ చదువు అయిపోయిన తరువాత రాజధాని చేరుకుని సినిమాల్లో హీరో ఛాన్సుకోసరం ప్రయత్నం మొదలుపెట్టాడు.

చక్రవర్తిని చూసిన ప్రతివాడు, పరిచయమున్న ప్రతివారు ''ఒరేయ్ నువ్వు



## భాగ్యం

హరిప్రసాద్ అన్నాడు హారిణితో—

''నాకో తీయని ముద్దిస్తే నీ సొమ్మేమన్నా పోతుందా?''

''నోనో... మన పెళ్ళయ్యేంత వరకూ ఇలాంటి పప్పులేం నా దగ్గరుడకవ్...''

''ప్చ్... ఐతే నిన్ను ముద్దాడే భాగ్యం ఈ జన్మకి లేదన్నమాట!''

''...?!!''

—మోటూరి రాధ (సికింద్రాబాద్)

అందగాడివిరా... సినిమాల్లో హీరోలాగా వున్నావు'' అనేవారు. చక్రవర్తి చిన్నతనంలో కూడా అలాంటి మాటలే విన్నాడు. తల్లిదండ్రులు, స్నేహితులు ఒకరేమిటి చక్రవర్తిని చూసిన ప్రతి ఒక్కరూ అలాగే అనేవారు.. చక్రవర్తి కాలేజీలో చదువుకునేటప్పుడు అతని స్నేహితుల చేత "అందగాడు", "హీరో'' అని పిలవబడేవాడు.

అప్పటినుండి చక్రవర్తి ఊహాలోకంలో విహరించేడు. తానొక పెద్ద హీరో అనుకునేవాడు. తన అందానికి సరితూగే అందగత్తెనే పెళ్ళాడాలని... ఆ అమ్మాయి ఇప్పుడున్న సినిమా హీరోయిన్ల కంటే అందంగా ఉండాలని కలలు కంటూ ఉండేవాడు.

చక్రవర్తి మాలినిని కలిసిన రోజే అతని కలలు నిజమైన రోజు.

మాలిని అందానికి, వొంపు సొంపులకు ముగ్ధుడైన చక్రవర్తి మాలినిలో తన ఊహాసుందరిని చూడగలిగేడు. అందుకనే మాలినికి సినిమా ఛాన్స్ కోసరం తన పరిచయాల్ని విస్తరించి చాలా కష్టపడి మాలినికి సినిమాలో సైడ్ హీరోయిన్ పోర్షన్ సంపాదించగలిగాడు.

మాలిని ఆ సినిమాతోటే కొంచెం పేరు తెచ్చుకున్నది. మరో రెండు మూడు సినిమాల్లో ఛాన్స్ సంపాదించుకుంది.

చక్రవర్తి మాలినిల పరిచయం సన్నిహితంగా మారింది. ఆ సన్నిహితం ఎలా ఉంది అంటే చక్రవర్తి లేకుండా మాలిని షూటింగుకు వెళ్ళదు... ఎక్కడికి వెళ్ళాలన్నా చక్రవర్తి ఉండవలసిందే.

మాలినికి ఒక సినిమాలో హీరోయిన్ పోర్షన్ దొరికింది. ఆ సినిమా బ్రహ్మాండమైన ప్రజాదరణ పొందటంతో మరికొన్ని సినిమాల్లో హీరోయిన్ ఛాన్స్ వచ్చింది. దాంతోమాలినికికి పేరు, స్టేటస్ వచ్చింది.

మాలిని డీలింగ్స్ అన్నీ చక్రవర్తి స్వయంగా చూసుకునేవాడు మాలిని కూడా చక్రవర్తిని అడగకుండా ఒక్కపనీ చేసేది కాదు... అందుకు చక్రవర్తి గర్వపడుతుండేవాడు.

చక్రవర్తి ఒక మహానుభావుడని... అతని వల్లనే తనకి సినిమా ఛాన్స్ దొరికిందని.. చక్రవర్తి మీద చాలా పెద్ద గౌరవం ఏర్పడ్డది మాలినికి.

అలా వాళ్ళిద్దరూ సన్నిహితంగా వున్న ఒక రోజు "చక్రవర్తి.. నీకు పెళ్ళి అయిందా?'' అని అడిగింది మాలిని.

"అవలేదు'' చెప్పాడు చక్రవర్తి.

"అయితే... అయితే... '' అని ఏదో చెప్పటానికి ప్రయత్నిస్తున్న మాలినితో "చెప్పు మాలినీ నా దగ్గర సంశయమెందుకు'' అన్నాడు చక్రవర్తి.

"నన్ను పెళ్ళి చేసుకోవటానికి నీకేమైనా అభ్యంతరమా?'' తల దించుకుని సిగ్గుతో అడిగింది మాలిని.

"అభ్యంతరమా! నో... ఆనందం'' అని చెప్పి మాలిని దగ్గరకు వచ్చి చెయ్యి పుచ్చుకున్నాడు చక్రవర్తి ఆనందంతో.

చక్రవర్తి చేతిలోనుండి తన చెయ్యి లాక్కుంటూ "ఇవన్నీ పెళ్ళికి తర్వాతే'' అని చెప్పి సిగ్గుతొలుకుతున్న వదనంతో వెళ్ళింది మాలిని.

తర్వాత ఒక శుభ ముహూర్తాన మాలినితో చక్రవర్తి పెళ్ళి వైభవంగా జరిగింది.

పెళ్ళి తరువాత మాలినికి సినిమా ఛాన్స్‌లు పెరిగినై. కానీ చక్రవర్తికి మాత్రం హీరో ఛాన్స్ దొరకలేదు... అయినా చక్రవర్తి బాధపడలేదు.

మాలిని చాలా బిజీ ఆర్టిస్ట్ అయిపోయింది. మాలినికి భర్తగానే కాకుండా సెక్రటరీగా కూడా ఉంటున్నాడు చక్రవర్తి. చక్రవర్తి చెప్పినట్టు చేయటమే మాలినికి తెలుసు. డబ్బు వ్యవహారాలు, కాల్‌షీట్ వ్యవహారాలు ఒకటేమిటి అన్ని పనులూ చక్రవర్తి చూసుకోవాల్సిందే.

అలా ఒక సంవత్సరం గడిచింది. ఒకరి మీద ఒకరికి ప్రేమ పెరిగింది కానీ తరగలేదు.

అటువంటిది ... మూడు నెలలుగా మాలిని చక్రవర్తి చెప్పేదానికి వ్యతిరేకంగా నడుచుకుంటోంది... చీటికి మాటికి, చిన్న విషయాలకూ చక్రవర్తితో పోట్లాట పెట్టుకుంటోంది... కారణం ఏమిటూ? అని చక్రవర్తి చాలాసార్లు ఆలోచించాడు.. సరైన సమాధానం దొరకలేదు.

రాను రాను ఇద్దరూ తూర్పు పడమరలయ్యారు.

మాలిని ప్రవర్తనవల్ల చక్రవర్తి అహంకారం రెండుమూడుసార్లు దెబ్బతిన్నది... అయినా చక్రవర్తి అడ్జస్ట్ చేసుకున్నాడు.

మాలిని ప్రవర్తన కారణంవల్ల ఈ మధ్య చక్రవర్తి గౌరవం సినీ సొసైటీలో దెబ్బతిన్నది. ఎప్పుడూ చక్రవర్తితోనే ఉండే మాలిని ఇప్పుడు ఒంటరిగా ఉంటోంది... కొన్ని సమయాల్లో అందరిముందూ చక్రవర్తిని అవమానిస్తోంది.

అదే.. చక్రవర్తికి అర్థంకావటంలేదు. ఎందుకు... ఎందుకు అనుకుంటూ చాలాసార్లు జుట్టు పీక్కున్నాడు. సమాధానం దొరకలేదు.

ఇప్పుడూ అంతే... సమాధానం దొరకలేదు. ఈజీ చైర్‌లో పడుకుని సిగిరెట్టు మీద సిగిరెట్టు కాలుస్తూ గతంలోకి వెళ్ళిన చక్రవర్తి... ఈ లోకంలోకి వచ్చి గబుక్కున ఈజీ



## లెక్క

తారశ్రీని అడిగాడు విలేకరి—

"ఇప్పటివరకూ మీరెన్ని సినిమాల్లో నటించారు?"

"యాభై రెండు..."

"అదేలా? నా లెక్క ప్రకారం నలభై రెండే వచ్చాయే?"

"మిగతా పదీ బ్లూ ఫిల్ములేవయ్యా బాబూ?" నోరు జారేసింది తారశ్రీ.

—మోటూరి రాధ (సికింద్రాబాద్)

ఛైర్‌లోంచి లేచి ఏదో నిర్ణయించుకున్నవాడి లా గబగబా మెట్లు దిగి క్రిందకి వెళ్ళాడు.

***

రెండు రోజులు భార్యా, భర్తలిద్దరూ ముభావంగా, ఎడముఖం పెడముఖంగా ఉన్నారు.

చక్రవర్తి సోఫాలో కూర్చుని సిగిరెట్టు కాలుస్తూ ఆలోచిస్తున్నాడు. అతనికి మాలిని మీద ఎటువంటి లోపం లేదు. కాని మాలిని ప్రవర్తనే అతన్ని వేధిస్తోంది. అతని మనస్సు అతన్ని కాంప్రమైజ్ చేస్తోంది.

''నిజమే... నేను తొందరపడుకండా వుండాల్సింది... ఆ సన్నివేశంలో ఇంకోరకంగా మాట్లాడి అనునయంగా నచ్చచెప్పి ఉంటే మాలిని తప్పక నా మాట వినేది'' అనుకుని, మాలినితో ప్రేమగా మాట్లాడాల నుకుని.. అంతకుముందురోజు ఒక ప్రొడ్యూసర్ తనకిచ్చిన 'ముహూర్తం' ఇన్విటేషన్ కార్డు తీసుకుని మాలిని గదికి వెళ్ళాడు.

మాలిని మంచంమీద పడుకుని ఏదో పుస్తకం చదువుతున్నది.

''మాలినీ'' అని పిలిచి, తాను తెచ్చిన ఇన్విటేషన్ కార్డుని ఆమెకు అందిస్తూ మంచం దగ్గరున్న స్టూల్‌ని లాక్కుని మాలినికి దగ్గరగా కూర్చున్నాడు.

చక్రవర్తి అందిస్తున్న ఇన్విటేషన్ అందుకోకుండా ''ఏమిటది'' చిరాకుగా మొహం పెట్టి అడిగింది మాలిని.

''రామ్‌లాల్‌గారి సినిమా రేపు మొదలు ... తొమ్మిదంటికి ముహూర్తం'' అని చెప్పి మళ్ళీ ఇన్విటేషన్ అందించాడు చక్రవర్తి.

''ఆ... అయితే ఏమిటంటా'' ఇన్విటేషన్ అందుకోకుండా చాలా నిర్లక్ష్యంగా అడిగింది మాలిని.

మాలిని నిర్లక్ష్యవైఖరికి చక్రవర్తికి కోపం వచ్చింది... కాని తమాయించుకుని ''ఏమీ లేదు... ముహూర్తానికి మనిద్దర్ని తప్పక రమ్మన్నారు'' చెప్పాడు చక్రవర్తి.

''నేను రాలేను... మీరు వెళ్ళండి'' అని చెప్పి మళ్ళీ పుస్తకం తీసుకుంది.

చక్రవర్తి ఉత్సాహం చల్లారిపోయింది. మనసు మెల్లిగా ముడుచుకోవటం మొదలైంది. అయినా తమాయించుకుని ''మనిద్దరం వస్తామని రామ్‌లాల్‌కి మాట ఇచ్చాను... బహుశా నీకు తన సినిమాలో హీరోయిన్ పోర్షన్ ఇస్తాడనుకుంటా'' ఇన్విటేషన్ కార్డుని మంచం మీద పెట్టి లేచి నిలబడి చెప్పాడు చక్రవర్తి.

''నేనేమీ పోర్షన్స్ దొరక్క ఏడవడంలేదు... మాటిచ్చారు కాబట్టి మీరు వెళ్ళండి''

ఛట్‌మని దవడమీద ఒకటిద్దామనిపించింది చక్రవర్తికి. కాని అది అతని పద్ధతి కాదు... అందుకే ''నువ్వు వస్తావని మాట ఇచ్చాను... మనం తప్పక వెళ్ళాలి...'' కొంచెం కఠినంగా చెప్పాడు.

''ఎన్నిసార్లు మీకు చెప్పాలి? నా విషయాల్లో కలుగజేసుకోవద్దని వద్దంటున్నా ఎందుకు అలా పూసుకుతిరుగుతారు... నేను తప్పక వెళ్ళాలంటే ఒక్కదాన్నే వెడతాను.. మీతో రాను''

''నాతో ఎందుకు రావు.. నేను నీ భర్తని కాదా? అంతకుముందు నాతో రాలేదా?''

"ఒహో... మీరు నా భర్త అని నాకు గుర్తు చేస్తున్నారా... ఒకప్పుడు మీతో వచ్చినంత మాత్రానా... ఎపుడూ మీతో రావాలా... ఇప్పుడు నాకొక స్టేటస్ వచ్చింది .. నా స్టేటస్‌తో మీరు సరితూగలేరు.. పెళ్ళికి ముందు మీకొక స్టేటస్ ఉందని అపోహ పడ్డాను... మోసపోయాను... నేను కష్టపడి నా స్టేటస్ పెంచుకున్నాను. అందుకే చెబుతున్నాను... నా విషయాల్లో అనవసరంగా కలుగజేసుకోకండి'' కోపంగా చెప్పి మంచంమీదున్న ఇన్విటేషన్ కార్డుని చక్రవర్తి మొహం మీదకి విసిరేసింది విసురుగా.

"నన్ను ఎదిరించేంత గొప్ప దానివయ్యావా? ప్రారంభోత్సవానికి రమ్మని బతిమిలాడుతుంటే ఏమిటా తల పొగరు? స్టేటస్ వచ్చిందా.. నేనే గనుక ఆ రోజు నీ మీద ఇంట్రెస్ట్ తీసుకోకపోతే ఈ రోజు తిండికే అడుక్కునేదానివి. పిచ్చి వేషాలెయ్యక చచ్చినట్టు నా మాట విను.. నీ మొహానికి స్టేటస్ కూడానా'' ఆవేశంతో, కోపంతో అన్నాడు.

"ఎందుకు ఎదిరించకూడదు? నా కిష్టంలేని పనులు చేస్తే నేను సహించను''

"ఏం చేస్తావ్''


"ఏం... చెప్పి చేయాలా? మీరు తినమంటే తిని, రమ్మంటే రావటానికి నేనేమీ గొడ్డును కాదు.''

మాలిని మాటలు అసంగతంగా దొర్లిపోతున్నాయి. ఇద్దరూ పట్టు వదల్లేదు... చిలికి చిలికి గాలివాన అయ్యింది. పరిస్థితి అదుపు తప్పిపోయింది. చక్రవర్తి చెయ్యి మాలిని చెంపమీద ఛెళ్ళున మోగింది.

దెబ్బతిన్న మాలిని చక్రవర్తిని చంపేసేలా చూసింది. పొంగుకొస్తున్న ఏడుపును దిగమింగుకుంటూ చక్రవర్తి చొక్కాను పర్రున చింపింది.

"ఛీ... నువ్వూ ఒక ఆడదానివేనా?'' అసహ్యంతో అన్నాడు చక్రవర్తి.

"అవును.. నేనూ ఆడదాన్నే కాబట్టే...



'' అని మాలిని ఏదో చెప్పబోయేంతలో...

''ఆపు...నిన్ను చూస్తుంటే నాకు తేళ్ళు, జెర్రులు పాకుతున్నట్లుంది. నువ్వు నన్ను ఎదురిస్తుంటే నిన్ను చంపేయాలన్నంత కోపం వస్తోంది.. మరి కొన్ని రోజులు నీతో మాట్లాడితే ఆ పని చేసినా చేయగలను.. అందుకని... అందుకని ....'' ఏదో చెప్పబోయి మధ్యలోనే ఆపేసి విసురుగా వెళ్ళిపోయాడు చక్రవర్తి.

చక్రవర్తి వెళ్ళిపోయాడని తెలుసుకున్న వెంటనే అంతవరకు చక్రవర్తి మాలినీల పోట్లాట, సంభాషణ పక్క రూములో విన్న మాలిని అక్క సుధ వడివడిగా అడుగులేసుకుంటూ మాలిని దగ్గరకు వచ్చి మాలినీ అని ఒక్క అరుపు అరిచింది.

''ఏమైందక్కా!'' సుధవైపు ఆశ్చర్యంగా చూస్తూ అడిగింది మాలిని.

''నిజంగా చక్రవర్తి అన్నట్టు నువ్వు ఆడదానివేనా? నేను వచ్చినప్పటినుంచి చూస్తున్నాను... ఏమీ లేనిదానికి చక్రవర్తిని తప్పు పడుతున్నావ్. చీటికి మాటికి, చిన్న చిన్న విషయాలకి అతన్ని తప్పు పట్టి దెబ్బలాటకి ఈడ్చి, అతనితో తగువులాడుతున్నావ్... అతను ఎంత బాధపడుతున్నాడో ఆలోచించావా. చక్రవర్తి అందరిలాంటి మగాడు కాదు కాబట్టి ఇంకా శాంతంగా ఉంటున్నాడు. ఇదే ఇంకో మగాడు అయితే నా... నువ్వు చక్రవర్తికి చూపిస్తున్న నరకం అతడు నీకు చూపించేవాడు. ప్రతి క్షణం అతన్ని ఏడిపించాలని చూస్తున్న నీ ఆశ చూస్తే నువ్వొక సాడిస్ట్‌లాగా కనపడుతున్నావు. సాడిస్ట్ మనస్తత్వం మగవారికే పరిమిత మనుకున్నాను. కానీ ఆడవాళ్ళకు కూడా ఉంటుందని నీ నుంచి తెలుసుకున్నాను. అతను ప్రేమతో నీకు ఎంతో దగ్గరవ్వాలని చూస్తున్నా నువ్వు అతన్ని దూరంగా ఉంచుతున్నావ్... దానికి కారణం ఇప్పుడు నీలో పెరిగిన గర్వం... డబ్బు తెచ్చిన మదం.. మాలినీ... నీ గతం ఒక్కసారి తలుచుకో... ఒక్క పూట తిండికే నోచుకోలేని నువ్వు ఈ చక్రవర్తి సహాయంతోనే ఒక సినీ నటివయ్యావు. అంతస్తులో పైకి ఎదిగావు. గుర్తుకు తెచ్చుకో మాలినీ... ఈ చక్రవర్తి నీ కోసం పగలనక రాత్రనక తిరిగి తిరిగి కష్టపడి నీకు నటించటానికి అవకాశం ఇప్పించాడు. కానీ నువ్వు అది మరచి, నమ్మకద్రోహం చేస్తున్నావ్''

మాలిని మౌనంగా కూర్చుంది.

మాలిని దగ్గరకు వచ్చి '' చూడు మాలినీ... నీ కంటే వయసులో పెద్దదాన్ని. నా మాట విను... హాయిగా సాగిపోవలసిన సంసారాన్ని నరకం చేసుకోకు. డబ్బున్న ఆడదానికీ, డబ్బు లేని ఆడదానికి 'మాంగళ్యం' ఇచ్చే స్టేటస్ ఒకటే. చివరివరకు ఆడదానికి గౌరవాన్ని ఇస్తుంది... పెళ్ళి అనేది ఒక పవిత్రమైన బంధం... ఆ బంధాన్ని నువ్వు చాలా తేలికగా తీసుకుంటున్నావ్.. అది నీకు చాలా ప్రమాదకరం... ఎందుకంటే నువ్వు జీవితంలో 'తోడు' అనే శాంతిని కోల్పోతావ్... అసలు నీలో ఇంత తెగింపు, మార్పు ఎలా వచ్చిందో నాకు అర్థంకావటంలేదు. నువ్వు ఎంతో మంచి సాంప్రదాయం గల కుటుంబంలో నుంచి వచ్చినదానివి... డబ్బువచ్చినంత మాత్రానా

ఆ సాంప్రదాయాన్ని మర్చిపోతే ఏలా?... ఆడది ఎప్పుడూ ఆడదానిలాగా ఉంటేనే అందం... ఎప్పుడూ హద్దులు దాటి పోకూడదు. నా కంటే చదువుకున్న దానివి... అయినా చెప్తున్నాను... చక్రవర్తిని దూరం చేసుకోకు.. అతనికి నువ్వంటే ప్రాణం... అన్నీ మర్చిపోయి నీ అహంకారం తగ్గించుకో ... పాత మాలినికిమల్లే జీవితం కొనసాగించు ... సినీ నటీమణులందరూ ఇంతేననుకుంటున్న ఈ సంఘానికి ఒక తాత్పర్యం అందించి'' చెప్పటం ముగించింది సుధ.

అంతవరకూ మౌనంగా వింటున్న మాలిని '' చెయ్యలేను అక్కా... చక్రవర్తితో హాయిగా కాపురం చేయలేను... ఎందుకని నన్నిప్పుడు అడగకు. సమయం వచ్చినప్పుడు నేనే చెప్తాను.. కానీ అవసరపడి ఈ చెల్లెలును తప్పుగా అర్థం చేసుకోకు... అంతే... అంతకంటే నేనింకేమీ ఇప్పుడు చెప్పలేను''ఆవేశంగా చెప్పిన మాలినిని కోపంగా చూసి ''నీ ఖర్మ అని చెప్పి వెళ్ళిపోయింది మాలిని అక్కడ సుధ.

***

ఆ రోజు గొడవతో చక్రవర్తికి ఇంటికి వెళ్ళాలనిపించలేదు. వెడితే మళ్ళీ మాలినితో మాటా మాటా పెరిగి కోపంలో మాలినిని ఏదైనా చేస్తాడేమోనన్న భయంతో తన ఫ్రెండు ఇంట్లో వారం రోజులనుంచి ఉంటున్నాడు.

ఫ్రెండు ఇంట్లో ఉంటున్నాడన్న మాటేగాని అతని ఆలోచనలంతా మాలిని చుట్టూతానే ఉంటున్నాయి. మాలినికి దూరంగా ఒక్క రోజు కూడా ఉండలేదు... ఎందుకంటే మాలిని అతని ఊహాసుందరి.. సర్వం తనే అనుకునే మాలినికి ఈ మధ్య ఎందుకు కోపం వస్తోందో చక్రవర్తికి అర్థం కావటంలేదు. కొన్ని రోజుల్లు మాలికి దూరంగా ఉంటే మాలిని మళ్ళీ నార్మల్ గా మారుతుందన్న నమ్మకంతో, ఉద్దేశంతో, ఆశతో మాలికి దూరంగా,బలవంతంగా



## గుంజేశా!

పార్క్ లో రేవంత్ ని గోముగా అడిగింది రమ్య—

''నిరుద్యోగి వయ్యిండి నాకోసం ఇంత డబ్బు ఎలా ఖర్చు పెట్టగలుగుతున్నావ్ డియర్?''

''వెరీ సింపుల్! ఇంతకుముందు నేను ప్రేమించిన రమ లక్షాధికారి కూతురు. ఆమెనుండి చాలా డబ్బు గుంజేశా!'' నోరు జారి నాలుక్కరుచుకున్నాడు.

—మోటూరి రాధ (సికింద్రాబాద్)

రెండు నెలలు తన (ఫ్రెండు ఇంట్లో గడుపుతున్నాడు.

కానీ అతని నమ్మకం, ఉద్దేశం, ఆశ తప్పు అని చెబుతున్నట్టు ఆ రోజు అతనికి ఒక రిజిష్టర్ లెటర్ వచ్చింది. అది చదువుకున్న చక్రవర్తి నిరాశా, నిస్పృహలతో బలహీనుడయ్యాడు.

ఆ లెటర్ లాయర్ నోటీసు.

అందులో ఇలా వ్రాసుంది.

''నా క్లయింట్ శ్రీమతి మాలిని.. మీతో ఇక కాపురం చేయలేదనీ, తెలుపుతూ మీ నుంచి 'డైవర్స్' కావాలని కోరుతున్నది. అదే విధంగా సివిల్ కోర్టులో పిటిషన్ పెట్టుకుందని ఇందుమూలంగా మీకు తెలుపడం జరుగుతున్నది'

కోపం అతనిలో రక్తప్రవాహాన్ని పొంగిస్తుంటే 'డామిట్' అని ఒక్క అరుపు అరచి ఆ లెటర్ ముక్కలు ముక్కలుగా చింపేసి... ఆవేశంతో ఆటో వేసుకుని మాలిని దగ్గరకు వెళ్ళాడు.

ఫూటింగేమీ లేకపోవడంతో మాలిని ఇంట్లోనే ఉంది 'మాలినీ' అన్న అరుపుకు తన గదిలోంచి వచ్చి మేడమీద నుండి చక్రవర్తిని చూసింది.

''వాట్ ది హెల యు వార్ డూయింగ్'' నిప్పులు కక్కుతున్న త్రాచుపాములా అడిగిన చక్రవర్తిని చూసి.

'సింపుల్... నేను నీతో కాపురం చేయలేను... కనుక... డైవర్స్'' చాలా నింపాదిగా చెప్పింది మాలిని.

''అదే... ఎందుకని నాతో కాపురం చేయలేవు.. ఏమిటి నేను చేసిన తప్పు... డైవర్స్‌వరకు వెళ్ళవలసిన తప్పు''

''అది ఇప్పుడు నేను చెప్పను.. అందులోనూ నీకు చెప్పాల్సిన అవసరం లేదు... కోర్టులో చెప్పుకుంటాను''

''మాలినీ.. డైవర్స్ ఇచ్చేది నాకు... నాకు చెప్పాల్సిన అవసరం లేదు అంటున్నావ్... నేను తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.''

''యస్. యు వార్ కరెక్ట్... నీవు తెలుసుకోవలసిన అవసరం ఏంతైనా ఉంది. ఎలాగూ కోర్టులో చెప్తాను కదా... అప్పుడు విని తెలుసుకో.

''మాలినీ... నా సహనాన్ని పరీక్షించకు... నన్ను అనవసరంగా కోర్టుకు ఈడవకు... నీకు నా మీద ఎందుకంత పగ... అది చెప్పు... చాలు... చెప్పకపోతే నేను మృగంగా మారిపోతాను''

''బెదిరిస్తున్నావా. నీ బెదిరింపులకు నేను భయపడను... నిన్ను ఎందుకు డైవర్స్ చేస్తున్నానో తెలుసుకోవాలంటే.. కోర్టులో తెలుసుకో... అంతే ఇక నువ్వు వెళ్ళవచ్చు''

''అంటే నన్ను గెటౌట్ అంటున్నావా ?''

''అది అర్థం చేసుకుంటే చాలు''

ఆ మాటతో మతిస్థిమితం తప్పినట్టయింది చక్రవర్తికి. తల తిప్పటం మొదలైంది... తన్ను తాను కంట్రోల్ చేసుకుంటూ చాలా నెమ్మదిగా 'మాలినీ... నేను నిన్ను ఎంతగా ప్రేమిస్తున్నానో నీకు తెలుసు కదా' అన్నాడు

''తెలుసు.... కానీ నేనే నిన్ను ప్రేమిం

చటంలేదు... అది నువ్వు తెలుసుకో... నాకు బయట పని ఉంది డోన్ట్ డిస్టర్బ్ మి'' అని చెప్పి తన గదిలోకి వెళ్ళిపోయింది.

నీరసరంగా ఫ్రెండింటికి తిరిగి వచ్చేడు చక్రవర్తి. రెండు రోజులు తనలో తాను మదనపడి... చివరికి మాలిని మీద దెబ్బతీయాలని నిర్ణయించుకుని తనకు తెలుసున్న లాయర్‌ని కలుసుకున్నాడు... తర్వాత అతని మనసు కొంచెం మనశ్శాంతితో ఉంది.

పది రోజుల తర్వాత చక్రవర్తికి సివిల్ కోర్టునుంచి డైవర్స్ కేసులో హాజరుకమ్మని సమ్మన్ వచ్చింది. ఆ సమ్మన్ ప్రకారం లాయర్‌తోపాటు చక్రవర్తి కోర్టుకు వెళ్ళాడు

***

మాలిని డైవర్స్ విషయం బయటి ప్రపంచానికి తెలియటంతో, మాలిని సినిమా స్టార్ అవటంలో ఆ రోజు కోర్టుహాలు జనంతో నిండిపోయింది.

చక్రవర్తి చేరుకున్న అరగంట తర్వాత మాలిని చేరుకుంది. మరో పావుగంట తర్వాత జడ్జి వచ్చేరు.

కేసు ప్రారంభం అయినట్టు గంట కొట్టేరు.

మాలినిని సాక్షుల బోనులోకి రమ్మన్నా'రు.

మాలిని సాక్ష్యం బోనులోకి రాగానే ''చూడండి మాలినిగారూ, మీరు పెట్టుకున్న డైవర్స్ పిటిషన్ సమంజసం కాదని... అసలు డైవర్స్ తీసుకోవలసిన అవసరం మీ భార్యాభర్తలకు లేదని... డైవర్స్ పిటిషన్ పెట్టుకునేంత పెద్ద గొడవలు జరగలేదని... తాను తన భార్యతో చాలా ప్రేమగా, అన్యోన్యంగా ఉంటున్నానని ఎవరో మీ (మాలిని) మనస్సుని తప్పుదోవ పట్టించేరని ... డైవర్స్‌కి తను సుముఖంగా లేనని... మీ భర్త మిస్టర్ చక్రవర్తి కౌంటర్ పిటిషన్‌లో తెలిపేరు... దీనికి మీ సమాధానం చెబితే... ఆ సమాధానాన్ని బట్టి ఎదురు తరఫు లాయర్ మిమ్మల్ని క్రాస్ ఎగ్జామిన్ చేస్తారు'' చెప్పారు జడ్జి.



## చల్లటి ద్రవం

నైట్రోజన్ వాయువులాగానే నైట్రోజన్ ద్రవం కూడా ఉంటుంది. నైట్రోజన్ ద్రవం మైనస్ 196 సెంటీగ్రేడ్ డిగ్రీల ఉష్ణోగ్రతను కలిగివుంటుంది. సున్నా డిగ్రీలుఉన్న ఐస్‌గడ్డనే పట్టుకోలేం! మరి మైనస్ డిగ్రీలలో ఉన్న నైట్రోజన్ ద్రవాన్ని పట్టుకుంటే చెయ్యి కాలిపోవడం ఖాయం! గది ఉష్ణోగ్రతవద్ద ఆ ద్రవాన్ని బయటపోస్తే ఈ ఫోటోలో చూపినట్లు తెల్లటి పొగలువచ్చి వాయువుగామారి గాలిలో కలిసిపోతుంది. ఆహారపదార్థాల్ని ఎక్కువ దూరం రవాణా చేయవలసి వచ్చినప్పుడు వాటిని తక్కువ ఉష్ణోగ్రత వద్ద ఈ ద్రవంనిల్వ చేసివుంచుతారు. అంతేకాకుండా ఈ ఫోటోలో చూపినట్లు డ్రైనేజీ పైపులను రిపేరు చేసేముందు వాటిలోని మురికినీటిని నైట్రోజన్ ద్రవంతో ముందుగా గడ్డ కట్టిస్తారు.

—ఆర్బీయస్

"సారీ సార్... డైవర్స్ తీసుకోవలసిన అవసరం నాకు ఎంతైనా ఉంది. అఫ్‌కోర్స్.. నాకు ఆయనకీ మనస్పర్థలు లేవు, ఆస్తి తగవులు లేవు... చక్రవర్తిగారు నన్ను ఎంతగానో ప్రేమిస్తున్నారు... నేనంటే ఆయనకి ప్రాణం... నా మంచి చెడులు అతనే చూస్తాడు... కానీ నాకే అతనంటే అసహ్యం. అతన్ని చూస్తూనే నాలో రక్తం ఉడుకుతుంది... దానికి బలమైన కారణం ఉంది.

సార్.. నేనూ ఆడదాన్నే... అందరిలాంటి ఆడదాన్నే. నేను మంచి సాంప్రదాయం కల కుటుంబంలో నుండి వచ్చినదాన్ని. ప్రేమ, అనురాగం, ఆరాధన ఇవన్నీ నాలో హరించుకుపోయిన తత్వాలు.. పెళ్ళి అనేది ఒక పవిత్రమైన బంధం అని నా నమ్మకం... అటువంటి నేను ఈ రోజు నా భర్త నుండి డైవర్స్ కావాలని కోరుతున్నానంటే నేనెంత నరకం అనుభవిస్తున్నానో మీరు ఊహించుకోవచ్చు... నరకం శారీరికం కాదు... మానసికంగా నేనునుభవించే ఆ మానసిక నరకం ఏమిటో ఈ కోర్టులో, ఇంతమంది ప్రజలముందు నేను చెప్పలేను.. కారణం నేనొక ఆడదాన్ని... కానీ నా మానసిక నరకానికి కారణమేమిటో ఆ కారణానికి రుజువేమిటో అన్ని విపులంగా రాసి ఈ కవరులో పెట్టేను.. గౌరవనీయులైన కోర్టు వారు ఈ కవరులోని నా లెటర్‌ను, నేను దాంతోపాటు జతపర్చిన రుజువును పరిశీలించి నాకు న్యాయం చేకూర్చమని ప్రార్థిస్తున్నాను" అంటూ తన హ్యాండ్ బ్యాగ్‌లోనుండి తీసిన కవరు కోర్టువారికి అందిస్తూ "మరొక్క ప్రార్థన.. నేను వ్రాసిన ఆ లెటర్‌ను, రుజువును మిస్టర్ చక్రవర్తికి, ఆయన తరఫున వాదించదలచుకున్న లాయర్‌గారికి చూపించండి గానీ వాటిని పబ్లిక్ చేయవద్దని కోరుతున్నాను... ఎందుకంటే ఇది సంఘంలో ఇద్దరు గౌరవంతులైన వారి వ్యక్తిగత విషయం"

జడ్జిగారితోపాటు అందరూ విస్తుపోయారు.

ఆ కవరులో మాలిని రాసిన లెటర్ ఏమిటో జతపర్చిన రుజువేమిటో చక్రవర్తికి పాలుపోలేదు.. అందరూ ఆతృతతో చూస్తుంటే జడ్జిగారు ఆ కవరు చింపి అందులోని లెటర్‌ను బయటకు తీసి రెండు లైన్లు చదివి, వెంటనే జతపర్చిన రుజువును పరీక్షించి ఎందుకో "ది కోర్ట్ ఈజ్ అడ్జర్న్‌డ్ ఫర్ లంచ్" అని చెప్పి కవరుతో సహా లేచి వెళ్ళిపోయారు.

మాలిని కూడా కారెక్కి వెళ్ళిపోయింది.

అయోమయంలో ఉన్న చక్రవర్తి తన లాయర్‌తో అతని రూముకి వెళ్ళేడు.

పత్రికా విలేకర్లు చక్రవర్తిని ఇంటర్వ్యూ చేయాలని ఎంతో ప్రయత్నించేరు కాని అది కుదరలేదు.

మధ్యాహ్నం రెండు గంటలకి కోర్టు హాజరుకావటంతో అందరూ వచ్చేరు... మాలిని, చక్రవర్తి కూడా వచ్చేశారు.

జడ్జిగారు తన సీటులో కూర్చుని "మాలిని రాసిన లెటర్ పూర్తిగా చదివిన తర్వాత అందులో ఆమె జతపర్చిన రుజువు పరీక్షించిన తరువాత ఈ కోర్టు తెలుసుకున్న


వేమిటంటే మాలినిగారికి డైవర్స్ చాలా అవసరం ఆమె డైవర్స్ కోరటం తప్పుకాదని, సమంజసమని ఈ కోర్టు నమ్ముతున్నది. అందువలన ఈ కోర్టు మాలినిగారికి తన భర్త చక్రవర్తి దగ్గరనుంచి విడాకులైనట్లు తెలుపుతూ విడాకులు మంజూరు చేస్తున్నది. .. చక్రవర్తిగారికి, ఆయన తరఫు లాయర్‌కి మాలిని రాసిన లెటర్ కాపీని, ఆమె జతపర్చిన రుజువు కాపీని వారికి అందించవలసిందిగా ఈ కోర్టు సూచించడమైనది'' అని చెప్పి డైవర్స్ ఆర్డర్ మీద సంతకం పెట్టి 'ది కోర్ట్ ఈజ్ క్లోస్డ్ ఫర్ ది డే'' అని చెప్పి వెళ్ళిపోయేరు..

మాలిని వెంటనే తన కారులో ఇంటికి వెళ్ళిపోయింది. ఆమె కళ్ళలోనుండి నీరు ప్రవహించటం అందరూ గమనించేరు.

మాలిని చక్రవర్తికి డైవర్స్ ఇచ్చినట్టు మరునటి రోజు పేపర్లో వచ్చిన న్యూస్ చదివిన మాలిని అక్క సుధ హడావుడిగా మాలిని ఇంటికొచ్చింది.

అప్పుడు షూటింగ్‌కు తయారవుతున్న మాలినిని చూసి మాలినీని ఎందుకింత పనిచేశావు.. ఎందుకు తొందరపడ్డావు... చక్రవర్తి ఏం తప్పు చేశాడని అతనికి అంత కఠిన శిక్ష విధించేవు.. అతను ఎంత క్షోభ అనుభవిస్తూ ఉంటాడో నీకు అర్థం కాదు.. నువ్వు మాత్రం షూటింగ్‌కు సంతోషంగా బయలుదేరుతున్నావు... చెప్పు... ఇప్పుడైనా చెప్పు... చక్రవర్తిచేసిన తప్పు ఏమిటి?... చెప్పకపోయేవో ఇక నేను గాని, మన బంధువులుగాని నీ గడప తొక్కం...

''చెప్తానక్కా... చెప్తాను... నా మనసులో ఇన్ని రోజులు నేనొక్కదాన్ని దాచుకున్న అగ్నిగుండం లాంటి నిజాన్ని నీకు చెప్తాను... ఇందాకేమన్నావ్ నేను సంతోషంగా షూటింగ్‌కు బయలుదేరుతున్నానా? లేదక్కా.... మనసులోని బాధను దిగమింగుకుంటూ ఒప్పుకున్న బాధ్యతను నిర్వర్తించటానికి ముఖానికి రంగులు పూసుకుని సంతోషంగా ఉన్నట్టు నటిస్తున్నాను... కానీ నా మనస్సు



నన్ను బాధపెట్టేది చక్రవర్తి కోసం మాత్రం కాదు.. నేను మోసగించబడ్డానని బాధపడుతున్నాను. దేవతలాంటి మరో ఆడదాని బాధ చూసి బాధపడుతున్నాను. ఇంకో అభాగ్యురాలు చక్రవర్తి ఆశలకు బలి కాకూడదని నేను ఈ పని చేశాను.

''మాలినీ'' అన్నది సుధ. మాలిని ఏం చెప్తోందో అర్థంకాక.

''అర్థమయ్యేటట్టు చెప్తాను విను... చక్రవర్తికి నేను రెండో భార్యను... కానీ చక్రవర్తికి ఇదివరకే పెళ్ళి అయిందన్న విషయం నాకు అప్పుడు తెలియదు. ఈ మధ్యే.. అంటే నాలుగునెలల క్రితం తెలిసింది.... మనసులోని బాధను వ్యక్తం చేయటం మొదలు పెట్టిన మాలిని... ఏడుపు ఆగకపోవటంతో చెప్తున్న విషయాన్ని ఆపి ఏడుపును దిగమింగుకోవటానికి ప్రయత్నించింది.

మాలిని ఏడుస్తున్నదని తెలుసుకున్న సుధ, మాలిని దగ్గరకు వెళ్ళి భుజంమీద చెయ్యివేసి ''మాలినీ'' అన్నది.

''ఒక్క నిమిషం'' అన్నట్టు చెయ్యితో చెప్పి ఫోన్ డయల్ చేసి ఒంట్లో బాగుండలేదని షూటింగ్‌కు రావటంలేదని చెప్పి తన్ని తాను కంట్రోల్ చేసుకుని సుధ వైపు తిరిగి చూడక్కా నీకు తెలుసు.. ఏ ఆడదీ రెండో పెళ్ళివాడిని చేసుకోవటానికి ఇష్టపడదు... అలాగే నేనూనూ... చక్రవర్తిని రెండో పెళ్ళివాడిగా గుర్తించలేకపోయేను... ఒక రోజు నేను ''మీకు పెళ్ళి అయిందా'' అని చక్రవర్తిని అడిగినప్పుడు 'అవలేదని' చక్కగా అబద్ధం చెప్పాడు... నన్ను మోసం చేశాడు. అందుకు కూడా నేనెక్కువ బాధపడటంలేదు.. కానీ అతను మా పెళ్ళి అయిన తరువాత తన మొదటి భార్యను హింసపెట్టి, చిత్రవధ చేసి విడిపించుకున్న డైవర్స్ విధమే నన్ను ఎక్కువ బాధ పెట్టింది... అది తలుచుకుంటేనే నాలో రక్తం ఉడుకులెత్తుతుంది. పాపం ఆ మహాతల్లి ఎలా భరించిందో, ఎలా భరిస్తోందో ఆవిడకే ఎరుక.. అందుకే చక్రవర్తి మీద నాకు పగ ఏర్పడింది. రెండో పెళ్ళి వాడని నేను తెలుసుకున్న క్షణం, నేను అనుభవించిన నరకం. అతని మొదటి భార్య అనుభవిస్తున్న నరకం చూసిన నేను... చక్రవర్తి కూడా నరకం అనుభవించాలని... అతను కూడా మాలాగే బాధపడాలని అతన్ని చిత్రహింసలు పెట్టడం మొదలెట్టేను.. చివరికి అతని చేత్తోనే అతని కళ్లు పొడిచేను''

''నేను చేసింది నాకు తప్పుగా అనిపించటంలేదు... నిజం తెలుసుకునే ప్రతి ఒక్కరూ నాది తప్పు అని చెప్పరు... ఆ నిజమేమిటో నాకు చక్రవర్తి మొదటి భార్యకు, జడ్జిగారికి, చక్రవర్తి లాయర్‌కు.. అఫ్‌కోర్స్ నిజాన్ని మర్చిపోయిన చక్రవర్తికి మాత్రమే తెలుసు... ఇప్పుడునీకుతెలుస్తుంది విను''

''చక్రవర్తి పుట్టుకతోనే చాలా అందగాడు.. అతని అందం యుక్తవయస్సు వచ్చిన కొద్దీపెరిగింది. అతను తన అందాన్ని అద్దంలో పదే పదే చూసుకుని ''నేనొక పెద్ద హీరో అవుతాను'' అని కలలు కనేవాడు. అతని కలలను ఉత్సాహపరిచే విధంగా అతని తల్లిదండ్రులు, స్నేహితులు, బంధువులు

అతన్ని చూసినప్పుడల్లా "రేపు నువ్వు పెద్ద హీరో అవుతావురా" అని చెప్పేవారు. దాంతో చక్రవర్తి "తనొక పెద్ద హీరో" అనుకునేవాడు... అతని కలలు అంతటితో ఆగి వుంటే ఫర్వాలేదు... కానీ అంతటితో ఆగలేదు... అతను తనను వేసుకోబోయే భార్య గురించి కలలుకనేవాడు. అతనికి రాబోయే భార్య ఎలా ఉండాలని ఊహించుకోవటం మొదలెట్టాడు.. చివరికి అతని ఊహ ఇప్పుడున్న అందాల సినీ నటీమణులందరికంటే అందంగా ఉండాలని, ఊర్వశి, మేనకలను తలదన్నే అందాలరాసి భార్యగా ఉండాలని ఊహించుకుని తన ఊహకి ఒక రూపం ఇచ్చేడు... తన ఊహాసుందరి తటస్తపడితేనే పెళ్ళి అని నిర్ణయించుకున్నాడు.

చదువు పూర్తి చేసిన వెంటనే తను హీరో కావాలన్న పట్టుదలతో చక్రవర్తి రాజధాని చేరుకున్నాడు... నెమ్మదిగా పరిచయాలు ఏర్పరచుకున్నాడు... కానీ అతని పరిచయాలు అతన్ని హీరో చేయలే అయినా చక్రవర్తి తన ప్రయత్నం వదలేదు.

అప్పుడు చక్రవర్తికి అతని తల్లి దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది. చక్రవర్తి తండ్రి చావు బ్రతుకుల్లో ఉన్నట్టు. వెంటనే చక్రవర్తి తన ఊరు వెళ్ళేడు అక్కడ తండ్రి చనిపోతే గౌరి అనే బంధువుల అమ్మాయిని పెళ్ళి చేసుకోమని చక్రవర్తిని వత్తిడి చేశాడు. చక్రవర్తి తండ్రి చివరి కోరికను తీరుస్తూ గౌరిని వివాహమాడేడు.

గౌరి చాలా అందగత్తె. నేనింతవరకు గౌరిలాంటి అందమైన అమ్మాయిని చూడలేదంటే గౌరి ఎంత అందగత్తో నీకు అర్థమై ఉండాలి. చక్రవర్తిని గౌరిని ఒకటిగా చూసిన వారు ఈడుజోడుకు అర్థం తెలుసుకున్నారు. కానీ చక్రవర్తికి మాత్రం గౌరి నచ్చలేదు. కారణం చక్రవర్తి తను ఊహించుకున్న ఊహాసుందరి గౌరిలో కనపడకపోవడమే. అందుకని చక్రవర్తి గౌరిని మొదటి



## నిజం?

భార్యని పురిటికి పుట్టింటికి పంపుతూ—

"నిన్ను విడిచి నాలుగైదు నెలలు వుండాలంటే నాకు చాలా బాధగా వుంది! కానీ తప్పదు కదా ఉరి!" అన్నాడు అవతారం.

"ఇంతకు ముందు రెండుసార్లూ ఇలాగే అన్నారు! రెండు కాన్పుల్లోనూ ఆడపిల్లలే పుట్టారు! ఈ సారైనా నిజం పలకండి!"

"...?!!"

—మోటూరి రాధ (సికింద్రాబాద్)

మాత్రమే బాధపెట్టేడు. "నువ్వు నాకు తగిన దానివి కావు.. నా అందం ఎక్కడ నీ అందం ఎక్కడ.... తల్లి తండ్రులను బాధ పెట్టకూడదని మాత్రమే నిన్ను పెళ్ళి చేసుకున్నాను. లేకపోతే నిన్ను చేసుకునే కర్మ నాకు పట్టేదికాదు... కనుక నాతో పెళ్ళి జరిగిందని సంబరపడకు... బయటి ప్రపంచానికి మాత్రమే మనిద్దరం భార్య, భర్తలం. .. నా వరకు నాకు మాత్రం పెళ్ళి జరగలేదు" అని చెప్పి ఆమెకు దూరంగా ఉండి ఎలాగో పది రోజులు గడిపి తర్వాత గౌరిని అక్కడే వదిలేసి చక్రవర్తి తిరిగి రాజధాని చేరుకున్నాడు.

గౌరికి పెళ్ళి జరిగిందన్న మాటేగాని ఏముచ్చటా తీరలేదు. ఎప్పుడెప్పుడు చక్రవర్తి వస్తాడా అని చూడటం తప్ప ఆవిడకి ఇంకో పనిలేదు.

ఆరు నెలలైనా చక్రవర్తి గౌరి ముఖం చూడలేదు.

కొన్ని రోజులకి తల్లి అనారోగ్యం కారణంగా చక్రవర్తి ఊరువెళ్ళేడు. అప్పుడు గౌరి చక్రవర్తి పాదాల మీద పడి బ్రతిమిలాడింది. యుక్తవయస్సులో లేని కోరికలు అణచుకోలేక చక్రవర్తి గౌరికి దగ్గరయ్యేడు. మూడు నెలలు తల్లి అనారోగ్యం కారణంగా చక్రవర్తి ఆ ఊర్లోనే ఉండిపోయేడు. ఆ మూడు నెలలూ గౌరి మానసిక సంక్షోభం చవి చూసింది. గౌరి తనకు సరిపైన భార్య కాదని గౌరిని చాలా చులకనగా చూసేవాడు చక్రవర్తి. బయటకు తీసుకెళ్ళేవాడు కాదు. అంతెందుకు అతని ఇంట్లోనే గౌరిని తనపక్కన నిలబడనిచ్చేవాడు కాదు... ఒక్క బెడ్ రూంలో తప్ప కట్టుకున్న ఖర్మానికి గౌరి అన్నీ భరిస్తూ వచ్చింది.

అనారోగ్యంతో బాధపడ్డ తల్లి కోలుకున్న వెంటనే చక్రవర్తి ఒంటరిగా రాజధాని చేరేడు. ఆ సమయంలోనే చక్రవర్తికి నేను పరిచయమయ్యేను. నన్ను చూసిన చక్రవర్తి నాలో తన ఊహాసుందరిని చూశేడు. నన్ను పెళ్ళి చేసుకోవాలనుకున్నాడు. ఆ ఆశతోనే తన పరిచయాల్ని ఉపయోగించి నన్ను సినీ ప్రపంచంలో పైకి తీసుకువచ్చేడు. నా కోసం కష్టపడుతున్న చక్రవర్తిని చూసి నాలోని స్త్రీ మేలుకొంది. నాకు అతనిపై ప్రేమ ఏర్పడ్డది. ఆ ప్రేమతోనే అతనితో పెళ్ళికి నా ఆశ తెలిపేను... ఆనంద పడ్డాడు.. తనకు ఇదివరకే పెళ్ళి అయిందన్న సంగతి నాకు తెలియకుండా జాగ్రత్తపడి నన్ను పెళ్ళి చేసుకున్నాడు.. నేనొక్కదాన్నే కాదు..సినీ ప్రపంచమంతా చక్రవర్తిని బ్రహ్మచారి అనే అనుకుంది" చెప్పటం ఆపి ఫ్రిజ్ తెరచి మంచినీళ్ళు అందుకుని "నీకు కావాలా" అని సుధని అడిగింది.

"అక్కర్లేదు" అంది సుధ.

మాలిని మంచినీళ్ళుతాగి " అయితే విను... అసలు విషయం ఇప్పుడు తెలుస్తుంది" అని చెప్పి ఫ్రిజ్ లో తిరిగి మంచినీళ్ళు పెట్టేసి "నాతో పెళ్ళి జరిగిన మూడో నెల తనకు తన ఊళ్ళో ముఖ్యమైన పని ఉందనిచెప్పి, చక్రవర్తి తన ఊరు వెళ్ళేడు. గౌరితో డైవర్స్ గురించి మాట్లాడేడు. గౌరి ససేమిరా ఒప్పుకోలేదు.. అప్పటినుంచి గౌరిని చిత్రహింసలు పెట్టేడు.. ఆ చిత్రహింసలు భరించలేక గౌరి విడాకులకు

ఒప్పుకుంది. చక్రవర్తి వెంటనే కొంతమంది లాయర్లను కలుసుకున్నాడు. తగిన కారణం లేదని.. విడాకులు అంత తేలికగా కోర్టు మంజూరు చేయదని దానికి బలమైన కారణం ఉండాలని విడమరచి చక్రవర్తికి చెప్పారు. అప్పుడే చక్రవర్తికి ఆ విషపుటాలోచన వచ్చింది. ఆ ఆలోచన మరి చక్రవర్తికే వచ్చిందో లేక ఎవరైనా అలా సలహా ఇచ్చారో తెలియదు.

చక్రవర్తి గౌరి దగ్గరకు వచ్చేడు. "కోర్టులో నువ్వే విడాకులకు పిటిషన్ పెట్టాలి.. భార్య పెడితే త్వరగా విడాకులు మంజూరు అవుతాయట. అదీ పిటిషన్ ఎలా పెట్టాలి అంటే నా భర్త చక్రవర్తి నపుంసకుడు.. అతనితో నాకు దాంపత్య సుఖం లేదు.. చక్రవర్తి నపుంసకుడని తెలిసిన తరువాత కూడా నన్ను పెళ్ళిచేసుకుని మోసం చేసేడు... నాకు తల్లినయ్యే భాగ్యంలేదు అది నేను భరించలేను... అందుకని నాకు విడాకులు ఇప్పించండి"

అంతే గౌరి నిర్ఘాంతపోయింది. ఏ ఆడది అంతటి తెగిస్తుందని చెప్పు. తన భర్త నపుంసకుడని... ఉన్నది లేనిది ఎలా చెప్తుంది. అలాగే గౌరి కూడా తన వల్ల కాదంది. కాని చక్రవర్తి పెట్టిన హింసలను తట్టుకోలేక గౌరి అతని ఇష్టప్రకారమే కోర్టులో కూడా చక్రవర్తి చెప్పమన్న విధంగా చెప్పి చక్రవర్తికి విడాకులు ఇప్పించింది.

నేను కోర్టులో ఉన్న చక్రవర్తిని చూసి "నిజంగా నీవు నపుంసకుడివా" అని అడిగినపుడు 'నిజమే'నని చెప్పి తల వంచుకున్నాడు. గౌరి ఆ రోజునుంచి మానసిక అనారోగ్యంతో బాధపడుతోంది.

విడాకులు తీసుకున్న చక్రవర్తి తిరిగి ఇక్కడకు వచ్చేడు. తన పనులన్నీ పూర్తి అయినాయని చెప్పాడు.

కొన్ని రోజుల తర్వాత నా షూటింగ్ కోసం లొకేషన్స్ ఫైనల్ చేయటానికి చక్రవర్తి ఊటీ వెళ్ళేడు. అప్పుడు అక్కడ వెతుకుతుండగా ఒక ముసలావిడ మా



## మైక్రోస్కోప్

చిన్నగా ఉన్న ఏ వస్తువయినా పెద్దగా కన్పించేలా చేసే అద్భుత పరికరాన్ని స్కానింగ్ ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ అంటారు! ఇది వైజ్ఞానిక పరిశోధనలకు బాగా ఉపయోగపడుతుంది! ఇక్కడ ఫోటోలో ఉన్న సూది దాన్ని 130 రెట్లు పెద్దగాచేసి ఈ పరికరం సహాయంతో చూస్తే చాలా తమాషాగా కన్పిస్తోంది కదూ! అంత సన్నటిదారం దూలాలుగానూ... సూదిపైన ఉండే దుమ్ముధూళి ముద్దలుగానూ కన్పించే ఈ చిత్రం స్కానింగ్ మైక్రోస్కోప్ సహాయంతో తీసినదే.

—అర్జున్

ఇంటికొచ్చింది. ఆవిడ ఎవరో కాదు. చక్రవర్తి తల్లి.. చక్రవర్తి వాళ్ళకు ఈ అడ్రెస్ ఇవ్వలేదుట. సినిమాల్లో తిరుగుతున్నాడు కదా అని సినిమా స్టూడియోల్లో అడిగిందట. వాళ్ళు ఈ అడ్రసు ఇచ్చేరట. పాపం చేతిలో డబ్బు లేక ఎండలో నడిచి వచ్చింది.. విషయం చెప్పింది... అంతే నేను స్థానువులా అయిపోయేను. గౌరి పరిస్థితి బాగోలేదని... గౌరి ఒక్కసారి చక్రవర్తిని మాడాలంటోందని చెప్పింది. నాకు వెంటనే గౌరిని చూడాలనిపించింది. కానీ వెంటనే వెళ్ళకూడదని నిర్ణయించుకుని... చక్రవర్తి ఊరు వెళ్ళేడని... నేను ఫోను చేసి విషయం చెప్పి అతన్ని ఊరు పంపిస్తానని చక్రవర్తి తల్లికి చెప్పి ఆవిడని పంపించేను.

ఆ తల్లిని చూస్తే జాలివేసింది. వెంటనే చక్రవర్తికి ఫోను చేసి గౌరికి ఒంట్లో బాగుండలేదని చెబితే వెళ్ళడని అనుమానించి ఫోనులో మీ ఊరి నుంచి ఎవరో మనిషి వచ్చేడు.. మీ తల్లికి ఆరోగ్యం బాగుండటం లేదట. నిన్ను ఒక్కసారి చూడాలని ఉందట '' అని చెప్పాను. చక్రవర్తి అప్పుడు అయితే నేను ఇటునుంచి ఇటే మా ఊరు వెళతాను రెండు రోజులు ఆలశ్యంగా వస్తాను అని చెప్పాడు.

ఆ విధంగానే రెండు రోజులు ఆలస్యంగా వచ్చేడు చక్రవర్తి.

వచ్చీ రావటంతోనే ''ఆ వచ్చింది.. నాకుతెలుసున్న పాలేరు... అదివరకు మా పొలంలో పని చేసేడు'' అని నాతో చెప్పాడు.

ఆ మాటలో చక్రవర్తి ఊరు వెళ్ళలేదని నాకు అర్థమైపోయింది. ఎందుకంటే ఊరు వెళ్ళి వుంటే ఇక్కడికి వచ్చింది తన తల్లి అని తెలుసుకునేవాడు. నాకు విషయాలు తెలిసిపోయినై అని ఆదుర్దాపడేవాడు. అదీ ఒకందుకు మంచిదేననిపించింది.

ఆ మరుసటి రోజు చక్రవర్తి ఫ్రెండు నన్ను షూటింగ్‌లో కలుసుకుని చక్రవర్తి అతనితోపాటు నిన్నటిదాకా వున్నాడని చెప్పాడు. ''ఛీ తల్లికి అనారోగ్యంగా ఉందని చెప్పినా వెళ్ళలేదంటే చక్రవర్తి ఎంతటి కర్కోటకుడో అర్థమైంది. నాతో ప్రేమగా ఉంటున్నాడంటే అతను నాలో చూస్తున్న అందమే కారణం. ఆ అందం తరిగిన రోజు... మై గాడ్ తలచుకుంటేనే చాలా భయమేసింది నాకు. అప్పుడే నాలో చక్రవర్తి మీద నాకు ఒక విరక్తి భావం ఏర్పడింది.

వెంటనే ఒక ప్లాను ప్రకారం చక్రవర్తిని ఊరు పంపించి నేను చక్రవర్తి ఊరు వెళ్ళేను. చక్రవర్తి తల్లిని చూశేను. ఆ తల్లి పడుతున్న బాధ చూసి గిలగిలా కొట్టుకున్నాను.. ఆ తల్లి నన్ను గౌరి దగ్గరకు తీసుకెళ్ళింది. గౌరిని చూసి నా మనస్సు తరుక్కుపోయింది. నా మనస్సులో అగ్నిగుండం భగ్గుమంది. ముగ్గురు ఆడవారిని ఏడిపిస్తున్న చక్రవర్తి మీద పగ తీర్చుకోవాలని నాలో అనిపించింది. చక్రవర్తి తల్లి సహాయంతో గౌరిని రాజధానికి నా ఫ్రెండు కమల ఇంటికి చేర్చి.. చక్రవర్తి నపుంశకుడని తీర్పు ఇచ్చిన కోర్టు జడ్జిమెంటు కాపీని తీసుకుని ఇక్కడికి వచ్చేను.

ఆ రోజునుంచి చక్రవర్తిని అవమానించటం మొదలెట్టేను. మానసిక చిత్రహింసల

కు గురిచేసి.. గౌరి విడాకుల కేసు తాలుకూ కాయితాలని, కోర్టు చక్రవర్తిని నపుంశకుడని ఇచ్చిన తీర్పు కాయితాలు రుజువుగా పెట్టి... చక్రవర్తి నపుంశకుడని విడాకులు కావాలని కోర్టులో కేసు పెట్టి, అతని చేత్తో అతని కన్ను పొడిచేను'' అది చెప్పి భోరున ఏడుస్తూ మంచం మీద వాలిపోయింది మాలిని.

సుధ కళ్ళలో కూడా కన్నీరు పొరలి వస్తుంటే మంచం మీద వాలిపోయిన మాలిని ''మాలిని, నన్ను క్షమించు.. ఇన్ని రోజులు ఇంత బాధ నీలో దాగివుందని తెలుసుకోలేక నిన్ను చాలా మాటలు అన్నాను. నువ్వే కాదు... కట్టుకున్న పెళ్ళాన్ని తన ఊహాల కోసరం బలి చేసిన మగవాడిని ఆ భగవంతుడు కూడా క్షమించడు'' అంటున్న సుధ వంక తల ఎత్తి చూసి మంచంమీద కూర్చుని '' క్షమించటమొక్కటే కాదక్కా. మగవారిలో అనవసరమైన ఊహాలని రేకెత్తించవద్దని. అబలలైన ఆడవారిని కాపాడమని ఆ దేవుడ్ని రోజూ ప్రార్థిస్తాను అక్కా'' అని బొంగురు గొంతుతో చెప్తున్న మాలినిని ఎలా ఓదార్చాలో తెలియక తన కౌగిలిలోకి తీసుకుని తను కూడా భోరున ఏడ్చింది సుధ.

*

